RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 26 బుధవారం సంపుటి : 29 సంచిక : 71


2లో

## డ్రోన్ కెమెరాతో నాటు సారా స్థావరాలపై దాడులు

# అధైర్యపడొద్దు... పార్టీ అండగా ఉంటుంది



**- త్రిపురాంతకం ఎంపిపి అభ్యర్థి ఆళ్ళ ఆంజనేయ రెడ్డి సతీమణికి మాజీ సిఎం జగన్ భరోసా**

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 25):

ఇటీవలే అక్రమ అరెస్ట్ కి గురై ఒంగోలు జైలు లో ఉన్న త్రిపురాంతకం ఎంపీపీ అభ్యర్థి ఆళ్ళ ఆంజనేయ రెడ్డి, సతీమణి సుబ్బమ్మ కి మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ధైర్యం చెప్పారు. జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జడ్ పి చైర్మన్ వెంకాయమ్మ, యర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ లతో కలిసి ఆమె పార్టీ అధినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. తన భర్త ని అక్రమంగా ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఈ సందర్భంగా ఆమె జగన్‌కు తెలిపారు.దీనిపై స్పందించిన మాజీ సీఎం జగన్,అక్రమ అరెస్ట్ లకి భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# క్షయ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం




అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 25): క్షయ వ్యాధి పట్ల అవగాహన పెంచుకొని అంతం చేసేందుకు అవగాహన కలిగి ఉండాలని మార్కాపురం జిల్లా వైద్యశాల టీబి యూనిట్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ గోవిందరాజు అన్నారు. పట్టణంలోని స్థానిక శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువకేంద్ర మై భారత్ దీక్ష యూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రతినిది శ్రీధర సాయి సుబ్బారావు ఆధ్వర్యంలో టీబి వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబి యూనిట్ సూపర్వైజర్ గోవిందరాజు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగించారు. క్షయ వ్యాధి ప్రమాదకరమైనదని, అయినప్పటికీ నివారణ ఖచ్చితంగా సాధ్యమేనన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, కళ్ళతో రక్తపు చారికలు, ఆయాసం, చెస్ట్ ఎక్సురీలో మరకలు వంటివి క్షయ వ్యాధి లక్షణాలు అన్నారు. వ్యాధిని తొలి దశలో గుర్తిస్తే నివారణ అత్యంత సులభతరమన్నారు. వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, పూర్తి కాల మందులు ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, కళాశాల టిపిఓ పవన్ కుమార్, జువాలజి విభాగాదిపతి డాక్టర్ పీఆర్కే ప్రసాద్ , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ నీటి పారుదల శాఖ లో


# అవినీతి జలగలు




**- లంచాలకు కేరాఫ్ గా డివిజన్ కార్యాలయం**

అగ్ని న్యూస్,పొదిలి (మార్చి 25) : గ్రామీణ నీటి పారుదల శాఖ డివిజన్ కార్యాలయంకు అవినీతి చీడ అంటుకుంది. ట్యాంకర్ల నీటి బిల్లులు వస్తే.. ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు కాసుల పంట గా మారుతోంది. ఇటీవల కాలంలో సుమారు 13 కోట్ల రూపాయల మేర నీటి బిల్లులు విడుదల చేశారు.చేయి తడిపి తేనే.. బిల్లు చేస్తున్న ఆర్ డబ్ల్యుఎస్ అధికారులు అంటూ కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ల నుండి మూడు నుండి ఐదు శాతం కమీషన్ తీసుకుంటున్నట్లు సమాచారం. మామూళ్ల మత్తులో ఆర్ డబ్ల్యుఎస్ డివిజన్ అధికారులు తూగుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్ డబ్ల్యుఎస్ ఉన్నతాధికారులు నెల మాముళ్ళు తీసుకుని,డివిజన్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అరాచకాన్ని పట్టించుకోవడం లేదు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి మామూళ్ల మత్తులో మునిగిపోయిన అధికారులు, బిల్లులు చేసే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే 'అన్నా'



అగ్ని న్యూస్, పొదిలి (మార్చి 25): ముస్లింల పవిత్ర రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో పొదిలి టౌన్ షామ్స్-ఉల్-ఉలూమ్ కాలేజీ నందు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కాలేజీ ఛైర్మన్ షంషీర్ అలీ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇఫ్తార్ విందు'లో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఉపవాస ప్రార్ధన లు ఫలించి సమాజానికి మంచి జరుగుతుందనే ఆశాభావం ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పొదిలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాతో నాటు సారా స్థావరాలపై దాడులు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,గిద్దలూరు (మార్చి 25): గిద్దలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేముల పాడు పంచాయతీ కొండల్లో మంగళవారం గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ డ్రోన్ కెమెరా సహాయముతో నాటు సారా తయారు చేసే ప్రదేశాన్ని కనుక్కొన్నారు. నాటు సారా తయారీకి సిద్ధం గా ఉంచిన 300 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేశారు. అనంతరం సీఐ సురేష్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో అక్రమార్కుల భరతం పడతాం అని హెచ్చరించారు.అడవుల్లో రహస్యం గా నాటు సారా బట్టీలు ఏర్పాటు చేసినా వాటిని డ్రోన్ కెమెరా ల సహాయం తో గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు రెండవ రోజు కొనసాగిన

## పోషన్ భీ ఫడాయిభీ శిక్షణ



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 25): మిషన్ పోషణ్ (2.0), సాక్ష్యం అంగన్వాడీ లో భాగంగా పోషణ్ బీ పడాయి బి శిక్షణ కార్యక్రమాలు మార్చి 24వ తేదీ నుండి 26 వరకు మూడు రోజులు ఎర్రగొండపాలెం లోని అంబేద్కర్ నగర్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్నాయి. రెండో రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ కింద అందించే సేవలలో ముఖ్యమైనది అనుబంధ పోషకాహారం అంగన్వాడి సెంటర్లో నమోదయిన లబ్ధిదారులందరికీ సగటున 25 రోజు చొప్పున సంవత్సరానికి 300 రోజులు పౌష్టికాహారం అందించడం, గర్భవతులు బాలింతలకు ఆరోగ్య తనిఖీలు చేయించడం, ప్రతినెల పిల్లలకు ఎత్తులు బరువులు తీసి పోషకాహారం లోపం గల పిల్లలకు రక్తహీనత, విటమిన్ – ఏ లోపం, అయోడిన్ లోప నివారణకు ఆకుకూరలు, క్యారెట్ ,బొప్పాయి, పాలు, పెరుగు ,పన్నీరు, మాంసం, కాలేయము, గుడ్డు చేపలు, తృణ ధాన్యాలు అందించడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చని, పోషణ బి గ్రోత్ మానిటరింగ్ (0 నుండి 6 సంవత్సరాల పిల్లల పెరుగుదల పర్యవేక్షణ ) గురుంచి ,పిల్లల్లో వెస్టెడ్, అండర్ వెయిట్, యం ఏ ఏం, ఎస్ ఏ యం, పిల్లల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహారం గురించి తెలియజేయడం జరిగింది. అంతే కాకుండా పిల్లలను బరువులు ఎత్తులు ఎలా తీయాలి ,బరువులు తీసేటపుడు వెయిట్ మిషన్ కార్యకర్త కు తన నుదుటి కి ఎదురుగా ఉండాలి అనే విషయాలు తేలిపారు. సివియర్ మాల్ న్యూట్రిషన్ పిల్లలను ఎన్ ఆర్ సి కి పంపించటం వలన పిల్లలో సంభవించే మరణాలను తగ్గించవచ్చు అనే విషయాలను తెలియచేయటం జరిగినది. మాల్ న్యూట్రి షన్ లోపం తగ్గించు కోవటానికి తీసుకోవలసిన పోషకాహారం గురించి శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎం.పద్మావతి, సూపర్వైజర్లు కే.వెంకట సుబ్బమ్మ ఏ.పద్మజ, ఎన్.శివలక్ష్మి, ఎం.హైమవతి డి.మరియ కుమారి లు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు.

## 27 న జరిగే ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష



అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి 25): మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి అధ్యక్షతన ఎన్నికల సమావేశం జరిగినది. పుల్లలచెరువు,త్రిపురాంతకం, మార్కాపురం, ఎర్రగొండపాలెం మండలాల రిటర్నింగ్ అధికారులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఎన్నికల సిబ్బంది తో ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎన్నికలకు సంబంధించిన సూచనలు ఆదేశములను జారీ చేసి ఉన్నారు. ఈనెల 27వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలను అనుసరించి మార్కాపురం మండల పరిషత్ అధ్యక్షుల పోస్ట్ కు ఎన్నిక, త్రిపురాంతకం అధ్యక్షులు పోస్టుకు ఎన్నిక, ఎర్రగొండపాలెం మండలం సభ్యుని ఎన్నిక, పుల్లలచెరువు మండల ఉపాధ్యక్షుడు పోస్ట్ కు ఎన్నికల సందర్భంగా మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఎన్నికల విధులు, ఎన్నికల కమిషన్ వారి ఆదేశములను సీఈఓ అందరికీ సూచించారు. ఈ సమీక్షలో నాలుగు మండలాల రిటర్నింగ్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ఘన వ్యర్థాల నిర్వహణపై శిక్షణ




అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 25): మండలం లోని రాయవరం శిక్షణ కేంద్రం లో ఈనెల 21 నుండి 25 వరకు అనగా 4 రోజుల పాటు ఘన వ్యర్థాల నిర్వహణ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో మార్కాపురం, కొనకనమిట్ల,పొదిలి, తర్లుపాడు మండలాల పంచాయతి కార్యదర్శులు , 4 మండలాల ఎంపిడిఓ లు, ఈవోపీఆర్డీలు హాజరయ్యారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, ఘన వ్యర్థాల నిర్వహణ మొదలగు అంశాలపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమం లో డివిజనల్ పంచాయతీ అధికారి వై.భాగ్యలక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం యంపీడీవో బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నేరం చేసే ముందు ఒక క్షణం ఆలోచించాలి



**- పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం**

**- ఎస్.ఐ. నరసింహారావు**

అగ్ని న్యూస్,కంభం (మార్చి 25): పోక్సో చట్టంపై అందరూ అవగాహన కలిగి వుండాలని,పిల్లలపై వేధింపులు క్షమించరాని నేరమని ఎస్.ఐ నరసింహారావు వ్యాఖ్యనించారు. మంగళవారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఎంఈఓ మాల్యాద్రి అధ్యక్షతన మండలంలోని ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై ప్రధానోపాధ్యాయులకు అవగాన కలిగించారు. పోక్సో చట్టం ప్రకారం లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని, ఉద్యోగాన్ని సైతం కోల్పోవాల్సి ఉంటుందని అన్నారు. 18 ఏళ్ల లోపు వయసు గల పిల్లల పై వేధింపులకు పాల్పడకుండా ఈ చట్టం ఉపయోగపడుతుందనీ, సెక్షన్ల వారీగా చట్టాల తీవ్రతను వివరించి అవగాహన కలిగించారు. నేరం చేయడం,నేరస్థులకు సహకరించడం కూడా శిక్షార్హమేనని, పాఠశాల స్థాయిలో నేరాల పట్ల అప్రమత్తత అవసరమని,విద్యార్థులలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవగాహన కలిగించాలాన్నారు. క్షణికానందం కోసం తప్పులు చేస్తే శిక్షలు తప్పవని,ఎవరైనా నేరం చేసేముందు ఒక్కక్షణం సంబంధితచట్టాలను గుర్తు తెచ్చుకోవాలని హెచ్చరికలు చేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు బి. మాల్యాద్రి, టి. శ్రీనివాసులు, సీఆర్పీలు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఏపీపీఎస్సీ పరీక్షలు




**- ఎస్సై పి. అనిల్ కుమార్**

అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 25): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఏ పి పి ఎస్సి ఎగ్జామ్స్ కు సంబంధించి పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామం లోని కిట్స్ కాలేజీ నందు ఎగ్జామ్స్ సెంటర్ ను కేటాయించారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షను సజావుగా జరిగేలా ఎస్సై బందోబస్తు నిర్వహించారు. బందోబస్తును ఎస్ఐ పి అనిల్ కుమార్ దగ్గరుండి పర్యవేక్షించారు.

## కాటమరాజు తిరునాళ్ల ఏర్పాట్లపై సమావేశం



అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి25): శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని తిరునాళ్ల ఏర్పాట్ల పై మార్కాపురం బీసీ భవన్ లో మంగళవారం కమిటీ అధ్యక్షులు పల్లెబోయిన వెంకటరాజు యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం కాటమరాజు తిరుణాల ఈనెల 29 వ తేదీ శనివారం సాయంత్రం రంగు రంగుల విద్యుత్ దీపాలతో సుమారు 100 అడుగుల ఎత్తు పైగా ఉన్నటువంటి నాలుగు ఎలక్ట్రికల్ ప్రభలను వివిధ రాజకీయ పార్టీల వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ఆనందించదగ్గ విషయం అన్నారు. ఇంతవరకు ఎప్పుడూ కూడా దేవస్థానం యొక్క కమిటీ తీర్మానం మేరకు ఒక ఎలక్ట్రికల్ ప్రభను ఏర్పాటు చేసి వీనుల విందైన ఆనందాన్ని వచ్చిన భక్తులకు అందజేసే వారమని కానీ అనేకమంది రాజకీయ పార్టీల నాయకులు ఈ విధంగా స్పందించి సుమారు నాలుగు ఎలక్ట్రికల్ ప్రభలు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా వారందరికీ కూడా ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలియజేస్తుందన్నారు.సుమారు 30 వేల మంది పైచిలుకు ఉన్నటువంటి భక్తుల కోసం ఉచితంగా అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఉదయం 11 గంటలకు అన్నపూర్ణాదేవికి అన్న సంతర్పణ పూర్తి చేసిన అనంతరం భోజన వసతిని ప్రజలకు అందజేస్తామని ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ తెలియజేశారు.అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గౌరవ సబ్ కలెక్టర్ ను సహకారం అందించమని అడగడం జరిగిందని అదేవిధంగా సంబంధిత పోలీస్ శాఖ అధికారులతో కూడా మాట్లాడి తిరుణాల రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగువిధంగా సహాయం చేయమని కోరడం జరిగిందని పి ఎల్ పి యాదవ తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర యాదవ సంఘం కార్యవర్గ సభ్యులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ రియల్ ఎస్టేట్, రాంబాబు, వెంకటేష్, నాగం రామకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.



## నేడు పెద్దారవీడులో ప్రజా దర్బార్

**- పాల్గొననున్న గూడురి ఎరిక్షన్ బాబు**

**- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: మెట్టు శ్రీనివాసరెడ్డి**

అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 25): మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వద్ద బుధవారం ఉదయం 10 గంటలకు యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూదురి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించబడునని మండల ప్రజలు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి కోరారు. ఈ కార్యక్రమానికి పెద్దారవీడు మండలంలోని అన్ని శాఖల అధికారులు విచ్చేయుచున్నారని,కావున పెద్దారవీడు మండలంలో 19 గ్రామ పంచాయతీల ప్రజలు అందరూ పాల్గొని తమ తమ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి తగిన పరిష్కారం పొందగలరని ఆయన కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## కందులు,శనగలు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి




### - వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు

అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 25): పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా కందులు, శనగలు అమ్మకాల, కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ఏ. ఓ , మార్కాపురం దేవిరెడ్డి శ్రీనివాసులు కోరారు. మంగళ వారం మండలంలోని గజ్జలకొండ, నాయుడుపల్లి గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రవం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ రైతులు అందరూ కందులు, శనగలు అమ్మకాల కొరకు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగించు కోవాలని కోరారు. మార్కాపురం లోని మార్కెట్ యార్డ్ నందు ఏ.పీ.మార్కెఫెడ్, నా ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల మరియు శనగలు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది కందులు,శనగల కొనుగోలు కేంద్రాన్ని కనీస మద్దతు ధర రైతులకు కల్పించేందుకు ప్రభుత్వం ఒక క్వి%శీ%టాల్ కందులు రూ.7550 మరియు శనగలు రూ.5650 లకు మార్కుఫెడ్, నాఫెడ్ వారి ఆధ్వర్యంలో కొనుగోలు జరుగుతుందని, కావున కంది, మరియు శనగల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యసాయాధికారి, మార్కాపురం దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్జలకొండ,నాయుడు పల్లి రైతు సేవా కేంద్రం సిబ్బంది నవీన్, పవనేశ్వరి మరియు ఆయా గ్రామాల్లో రైతులు పాల్గొన్నారు .

## మాజీ ఎమ్మెల్యే అన్నా నేతృత్వంలో మాజీ సీఎం జగన్ ని కలిసిన మండల నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 25): తాడేపల్లి కేంద్ర కార్యాలయం నందు రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మార్కాపురం మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు, పార్లమెంటు పరిశీలకులుచెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తో కలిసి మండల ఎంపిటీసీ లు, జెడ్పీటీసీ, ఇన్చార్జి ఎంపీపీ లు జగన్ ను కలిశారు. ఈ సందర్భంగా మార్కాపురం మండల రాజకీయ పరిస్థితులపై,నియోజకవర్గంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిస్థితులను, మాజీ ఎమ్మెల్యేఅన్నా రాంబాబు, జగన్ మోహన్ రెడ్డి కి వివరించారు.

## పోషకాహార లోపం...పరిణామాల పై శిక్షణ




అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 25) : అంగన్వాడీ కార్యకర్తలకు పోషన్ భి పడాయి భి శిక్షణలో భాగంగా మండలం లోని కలజువ్వలపాడు జడ్పీ హై స్కూల్ లో 2 వ రోజు మంగళవారం శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పిల్లల్లో పోషకాహార లోపం, నిర్వహణ శామ్ ,మామ్,వ్యక్తిగత పరిశుభ్రత, గ్రోత్ మానిటరింగ్, పోషన్ ట్రాకర్,ఈసిసిఈ పోషణ కోసం తల్లితండ్రులకు అవగాహన గురించి శిక్షణ ఇచ్చామని మార్కాపురం ప్రాజెక్టు సీడీపీఓ సుశీల దేవి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం లో సుశీల దేవి తో పాటు సూపర్వైజర్సు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతి చేసే వ్యక్తి కి రెవిన్యూ అధికారులు ఫుల్ సపోర్ట్




### అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్న గ్రామస్తులు


అగ్నిన్యూస్,పెద్దారవీడు(మార్చి25):ఇంత అవినీతి చేసినటువంటి వ్యక్తి కి అధికారులు ఇప్పటికీ ఫుల్ సపోర్ట్ చేస్తున్నారు.కావున ఒకసారి ఈ అధికారులను తక్షణమే సస్పెండ్ చేసినట్లైతే ఈ సారి వచ్చేవారు చాలా జాగ్రత్త గా వ్యవహరిస్తారు.ఒక్క రెవిన్యూ డిపార్ట్మెంట్ లోనే కాదు ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ లో ఉన్న అధికారులకు లంచం ఇచ్చివారిని బెదిరించి అమాయకపు పేద ప్రజల మీద తప్పుడు కేసులు పెట్టించి వారిని ఆర్థికంగా పూర్తి గా నష్టపరుస్తున్నారు.ఇందులో విచిత్రం మా గోడు వినండి అని మేము వెళ్తే ప్రతి అధికారి కూడా మా డాక్యుమెంట్లు చూసి మీకు న్యాయం చేస్తాం అని చెప్పడం తీరా చూసేసరికి అతని కి ఆన్లైన్ చేయడం. ఇప్పటికీ ఆన్లైన్ అయ్యి 8 రోజులు అవుతున్న ఇంత గందరగోళం జరుగుతున్న ఈ తహసిల్దార్ ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నాడు. తహసిల్దార్ ఇంకా రెండు నెలలు లో రిటైర్ అవుతున్నారు. అందువలన అందిన కాడికి దోచుకోవడమే పరిపాటిగా మిగిలింది దీనికి డిప్యూటీ తహసీల్దార్ ఖలీల్ నుండి ఈ అక్రమ ఆన్లైన్ కు పూర్తి సపోర్ట్ అనేది అందించడం జరుగుతుంది. కావున మా తోకపల్లి గ్రామం పై ఒక ఉన్నత స్థాయి అధికారి తో సిట్ ఎంక్వైరీ వేయించి అతనిని అలాగే అతని కి సపోర్ట్ చేసి ఆన్లైన్ చేసిన అధికారులను చట్టపరమైన అలాగే న్యాయపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. మేకల శంకర్రావు అనే వ్యక్తి అతనికి ఆన్లైన్ చేయించుకున్న సర్వే నెంబర్ లో దేనిలో కూడాభూమి పై సాగులో లేదు కానీ రెవిన్యూ అధికారుల కి ఈ విషయం తెలియజేస్తే భూమి మీద ఎవరైనా ఉండని నకిలీ డాక్యుమెంట్లు ఉన్న వ్యక్తి కి మేము ఆన్లైన్ చేస్తాం అన్నారు.విచిత్రం ఏమిటంటే ఇప్పుడు ఆన్లైన్ చేసిన అన్నీ నెంబర్ లో కూడా భూమి పైకి సదరు వీఆర్వో అలాగే ఆర్ ఈ, తహసిల్దార్ అందరూ కూడా భూమి పైకి విచారణ కు వచ్చారు. అతను పొలం లో సాగులో లేదు అన్న విషయం వీరి అందరికీ తెలుసు. ఈ అధికారులు అందరూ కూడా పొలం పైకి విచారణ కు వచ్చిన సమయంలో మాకు అందరికీ కూడా న్యాయం చేస్తారని నమ్మబలికి తీరా చూసేసరికి అతనికి ఆన్లైన్ చేశారు.కావున ఉన్నత అధికారులకు మేము తెలియజేసుకునేది మా భూముల పై పూర్తి స్థాయి లో విచారణ జరిపి మా భూములను మాకు ఒక అవినీతి పరుడు కబ్జాదారుడు నుండి మాకు ఇప్పించి అతను మా పై పెట్టిన తప్పుడు కేసులను కొట్టీ వేయలసింది గా కోరుతున్నాం.అతని నీ అరెస్టు చేయవలసినదిగా డిమాండ్ చేస్తున్నాం.

# మాజీ సీఎం జగన్ ని కలిసిన మురారి



అగ్ని న్యూస్,తర్లుపాడు(మార్చి 25) : తర్లుపాడు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లి లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు, ఒంగోలు పార్లమెంటు సమన్వయకర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లతో కలిసి మురారి వెంకటేశ్వర్లు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలిసి తర్లుపాడు మండల రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మండల బాధ్యులు అన్ని గ్రామాల్లో పార్టీని పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, నాయకులను, కార్యకర్తలను కాపాడుకోవాలని సూచించినట్లు మురారి వెంకటేశ్వర్లు తెలిపారు.

# పోషకాహార ప్రాముఖ్యత పై శిక్షణ



## - శ్యామ్ మామ్ పై వివరించిన సీడీపీఓ నీలోఫర్

అగ్ని న్యూస్, బెస్తవారపేట (మార్చి 25): బేస్తవారిపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కార్యకర్తలకు రెండో రోజు మంగళవారం పోషణ్ బి పడాయి బి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీడీపీఓ నీలోఫర్ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. పోషకాహార ప్రాముఖ్యత పై ఆమె సవివరంగా అవగాహన కల్పించారు పోషణ బి లో పోషకాహార నిర్వహణ కోసం ప్రొటోకాల్ శామ్ మామ్ ల పై శిక్షణ ఇచ్చారు. అలాగే సూక్ష్మ పోషక లోపాలు,1000 రోజుల సంరక్షణ గురించి, పెరుగుదల పర్యవేక్షణ గురించి అవగాహన కల్పించారు. ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం లో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమం లో సీడీపీఓ నీలోఫర్ తో పాటు సూపర్వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పురుగుల మందు సేవించి వృద్ధుడు మృతి



అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి25): మండలంలోని కొలభిమునిపాడు గ్రామ నివాసి దూదేకుల కాశయ్య కు చాల కాలం నుండి మద్యం సేవించే అలవాటు ఉంది. ఈ క్రమంలో గత 5 రోజుల నుండి మద్యం సేవిస్తూ తన భార్య పిల్లలను మద్యం తాగుటకు డబ్బులు కావాలని భార్య పిల్లలును డబ్బులు కొరకు వేదిస్తుండగా ఈ విషయం గురించి భార్య పిల్లలును దూదేకుల కాశయ్యను గట్టిగా మందలించినారు ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం 3.00 గంటల సమయంలో దూదేకుల కాశయ్య తన భార్య పిల్లలను భయపెదదామని తన ఇంటిలో ఉన్న డాక్ అనే పురుగుల మందు డబ్బా ఇంట్లో ఉండగా అందులోని పురుగు మందు త్రాగి పడి పోగా దూదేకుల కాశయ్య భార్య పిల్లలు దూదేకుల కాశయ్య ను ఆటోలో మార్కాపురం లోని ప్రభుత్వ వైద్యశాలలో చేర్చారు. ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కొరకు ఒంగోలు లోని రిమ్స్ ఆసుపత్రిలో చేర్చగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి దూదేకుల కాశయ్య మరణించాడు.



## పన్నుల చెల్లింపుపై 50 శాతం వడ్డీ రాయితీ

అగ్ని న్యూస్,గిద్దలూరు(మార్చి 25): ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారికి ఇప్పటి వరకు వున్న వడ్డీ నుండి 50 శాతం వడ్డీ మాఫీ చేసి ఉన్నారని కమిషనర్ ఐ శ్రీనివాసులు తెలిపారు.ఇంటి పన్నులు,ఖాళీ స్థలం పన్నులు పాత బకాయి లతో కలిపి 2024 25 సంవత్సరం వరకు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారి ఇంటి పన్నులు,ఖాళీ స్థలం పన్నుల పై ఉన్న వడ్డీ నుండి 50 శాతం వడ్డీని తగ్గించబడును కావున పట్టణ ప్రజలు ఈ సువర్ణ అవకాశమును సద్వినియోగం చేసుకొని మీ మీ ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించి 50% వడ్డీ మినహాయింపు పొందాలని ఆయన కోరారు. ఈ అవకాశం తేదీ 31-3 -2025 వరకు మాత్రమే ఉంటుందని, అలాగే పట్టణ ప్రజల సౌకర్యార్థం ఆదివారము, పండుగ సెలవు దినములలో కూడా ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు, నీటి పన్నులు కట్టించుకొను కౌంటర్ తెరిచి ఉంచబడునని కావున పట్టణ ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని నగర పంచాయితీ కమీషనర్ తెలిపారు.







RK అగ్ని న్యూస్ The Power Of Truth
26 బుధవారం , మార్చి 2025



## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ని కలిసిన ఎమ్మెల్యే తాటిపర్తి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 25) : నియోజకవర్గ పరిధిలోని త్రిపురాంతకం,పుల్లలచెరువులో ఈ నెల 27 న జరగనున్న మండల పరిషత్ ఎన్నికలకు సంబంధించి అధికార పార్టీ నాయకులు, పోలీసుల చేత వైసీపీ ఎంపిటీసీ లపై అక్రమ కేసులు బనాయించి ఎన్నికలు సజావుగా జరగకుండా భయభ్రాంతులకు గురిచేస్తున్నారని దీనిపై ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మంగళవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి నీలం సాహ్ని ని కలిసి ఫిర్యాదు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా ఎంపిటీసీ లకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి, వారు స్వతంత్రంగా ఎన్నికల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించినట్లు వైకాపా వర్గాలు తెలిపాయి.



## ప్రజలకు ఆధార్ కార్డు కష్టాలు!

అగ్ని న్యూస్, గిద్దలూరు (మార్చి 25): ఆధార్ కార్డు కోసం ఎండాకాల సమయంలో మండే ఎండల్లో కూడా చిన్నారులను తీసుకొని పడిగాపులు కాస్తున్నారు జనం.ఇప్పటికైనా అధికారులు స్పందించి గిద్దలూరులో అదనపు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుచున్నారు.




## ఏక మొత్తంలో పన్ను చెల్లిస్తే 50 శాతం రాయితీ

అగ్నిన్యూస్,పొదిలి(మార్చి25): ప్రభుత్వం వారి ఆదేశముల మేరకు ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారికి ఇప్పటి వరకు వున్న వడ్డీ నుండి 50 శాతం వడ్డీ మాఫీ చేసి ఉన్నారని పొదిలి నగర పంచాయతీ కమీషనర్ శ్రీనివాసులు తెలిపారు. ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు పాత బకాయిలతో కలిపి 2024 25 సంవత్సరం వరకు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారి ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నుల పై ఉన్న వడ్డీ నుండి 50 శాతం వడ్డీని తగ్గించబడును కావున పట్టణ ప్రజలు ఈ సువర్ణ అవకాశమును సద్వినియోగం చేసుకొని మీ మీ ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించి 50 శాతం వడ్డీ మినహాయింపు పొందాలని తెలిపారు. ఈ అవకాశం ఈనెల 31 వరకు మాత్రమే ఉంటుందని, అలాగే పట్టణ ప్రజల సౌకర్యార్థం ఆదివారము, పండుగ సెలవు దినములలో కూడా ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు మరియు నీటి పన్నులు కట్టించుకొను కౌంటర్ తెరిచి ఉంచబడును కావున పట్టణ ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)